Downloaded From : http://cbseportal.com/

**Strictly Confidential: (For Internal and Restricted use only)**
**Secondary School Examination**
**March 2019**
**Marking Scheme – TELUGU TELANGANA (SUBJECT CODE - 089)**

**General Instructions: -**

1. You are aware that evaluation is the most important process in the actual and correct assessment of the candidates. A small mistake in evaluation may lead to serious problems which may affect the future of the candidates, education system and teaching profession. To avoid mistakes, it is requested that before starting evaluation, you must read and understand the spot evaluation guidelines carefully. **Evaluation is a 10-12 days mission for all of us. Hence, it is necessary that you put in your best efforts in this process.**
2. Evaluation is to be done as per instructions provided in the Marking Scheme. It should not be done according to one's own interpretation or any other consideration. Marking Scheme should be strictly adhered to and religiously followed. **However, while evaluating, answers which are based on latest information or knowledge and/or are innovative, they may be assessed for their correctness otherwise and marks be awarded to them.**
3. The Head-Examiner must go through the first five answer books evaluated by each evaluator on the first day, to ensure that evaluation has been carried out as per the instructions given in the Marking Scheme. The remaining answer books meant for evaluation shall be given only after ensuring that there is no significant variation in the marking of individual evaluators.
4. If a question has parts, please award marks on the right-hand side for each part. Marks awarded for different parts of the question should then be totaled up and written in the left-hand margin and encircled.
5. If a question does not have any parts, marks must be awarded in the left hand margin and encircled.
6. If a student has attempted an extra question, answer of the question deserving more marks should be retained and the other answer scored out.
7. No marks to be deducted for the cumulative effect of an error. It should be penalized only once.
8. A full scale of marks 1-80 has to be used. Please do not hesitate to award full marks if the answer deserves it.
9. Every examiner has to necessarily do evaluation work for full working hours i.e. 8 hours every day and evaluate 25 answer books per day.
10. Ensure that you do not make the following common types of errors committed by the Examiner in the past:-
    - Leaving answer or part thereof unassessed in an answer book.
    - Giving more marks for an answer than assigned to it.
    - Wrong transfer of marks from the inside pages of the answer book to the title page.
    - Wrong question wise totaling on the title page.
    - Wrong totaling of marks of the two columns on the title page.
    - Wrong grand total.
    - Marks in words and figures not tallying.
    - Wrong transfer of marks from the answer book to online award list.
    - Answers marked as correct, but marks not awarded. (Ensure that the right tick mark is correctly and clearly indicated. It should merely be a line. Same is with the X for incorrect answer.)
    - Half or a part of answer marked correct and the rest as wrong, but no marks awarded.

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

11. While evaluating the answer books if the answer is found to be totally incorrect, it should be marked as (X) and awarded zero (0) Marks.

12. Any unassessed portion, non-carrying over of marks to the title page, or totaling error detected by the candidate shall damage the prestige of all the personnel engaged in the evaluation work as also of the Board. Hence, in order to uphold the prestige of all concerned, it is again reiterated that the instructions be followed meticulously and judiciously.

13. The Examiners should acquaint themselves with the guidelines given in the Guidelines for spot Evaluation before starting the actual evaluation.

14. Every Examiner shall also ensure that all the answers are evaluated, marks carried over to the title page, correctly totaled and written in figures and words.

15. The Board permits candidates to obtain photocopy of the Answer Book on request in an RTI application and also separately as a part of the re-evaluation process on payment of the processing charges.

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/

**AISSE- MARCH 2019**

**X CLASS II LANGUAGE**

**MARKING SCHEME FOR (089) TELUGU TELANGANA**

**Series: JMS** **SET – 4** **Code No:57**

10వ తరగతి ద్వితీయ భాషతెలుగు తెలంగాణ ప్రశ్నపత్రము – మూల్యాంకన కరదీపిక

| | |
|---|---|
| SECTION –A READING COMPREHENSION | 10 MARKS |
| SECTION – B WRITING | 14 MARKS |
| SECTION – C GRAMMAR | 24 MARKS |
| SECTION – D LITERATURE | 32MARKS |

విద్యార్థులు ప్రశ్నపత్రంలో కుడి పక్కన ఇచ్చిన కోడ్ నంబరును తప్పని సరిగా జవాబు పత్రంలో రాయాలి.

**మొత్తం మార్కులు –80**

**విభాగము – ఎ (Section – A) 10 Marks**

1. ఈ క్రింద గద్యాంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి.

ప్రశ్నలకు జవాబులు **5X2=10**

1. లార్డ్ మెకాలే (ఇ) 2మా
2. భట్టుమూర్తి (ఆ)2మా
3. ఆ జాతి భాషా సాహిత్యాలలో (అ)2మా
4. తెలుగు (ఇ)2మా
5. ఆంగ్లేయులు (ఈ)2మా

మొత్తం 10మా

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/



## విభాగము –బి (Section – B) 14 Marks

2. లేఖారచన 1X6 =06

తేది, స్థలం రాసినందుకు ½మా

సంబోధన రాసినందుకు ½ మా

విషయ విస్తరణ, సరళమైన భాష, విరామచిహ్నాలు, వాక్యాలకూర్పు

అంశానికి తగిన భావ ప్రకటన 4మా

రాసిన వారి చిరునామా రాసినందుకు ½ మా

కవరుపై చిరునామా రాసినందుకు ½ మా

మొత్తం 6మా

05.03.2019,

రామన్నగూడెం.

ప్రియ మిత్రుడు రామకృష్ణకు..

ఉభయ కుశలోపరి..

పరిశుభ్రత యొక్క ఆవశ్యకతను గుర్తించిన మా పాఠశాల విద్యార్థులు ఈ మధ్య స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో మేము వీధులను ఊడ్చి శుభ్రపరచడం, మురికి కాలువలను శుభ్రపరచి మురికినీరు కాలువలగుండా ఊరి అవతలకు పారేలా చేయడం, ప్రతి వీధి మొదలు, చివర కూడా చెత్త డబ్బాలను ఏర్పాటు చేయడం చేసాము.

అంతేకాక ఇంటింటికీ తిరిగి పొడిచెత్తను, తడిచెత్తను వేరు చేసి డబ్బాలలో వేసేటట్లు ప్రజలకు తెలియ చెప్పడం, మురుగు నీరు నిలువ లేకుండా ఏర్పాట్లు చేసుకోమని చెప్పడం, తడిచెత్తను గొయ్యి తీసి దాచడం ద్వారా ఇంట్లోని మొక్కలకు ఎరువులుగా వాడడం తెలియచేశాము.

మా ఊరిలో దుర్గంధం, దోమలు లేకుండా జాగ్రత్త పడడం వల్ల ప్రజలందరూ ఆరోగ్యంగా జీవిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మా పాఠశాల మండల స్థాయిలో ఉత్తమ స్వచ్ఛపాఠశాల గా నిలచింది.

ఈ మధ్య కాలంలో మీరు చేసిన సేవా కార్యక్రమాల గురించి తెలుపుతావని ఆశిస్తాను. మీ అమ్మా నాన్నలకు నమస్కారాలు.

| | |
|---|---|
| <u>కవరు పై చిరునామా,</u> | ఇట్లు, |
| రామకృష్ణ, | నీ ప్రియ మిత్రుడు, |
| 10వ తరగతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, | భూమయ్య, |
| వేములవాడ, | రామన్నగూడెం, ఆందోల్ మండలం, |
| కరీంనగర్ జిల్లా. | మెదక్ జిల్లా. |

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/



ప్రక్రియాారచన..<u>దినచర్య</u>

3. దినచర్య 1X4=04

తేదీ రాసినందుకు ½ మా

సమయం,వారం రాసినందుకు ½ మా

విషయ విస్తరణ, సరళమైన భాష, విరామ చిహ్నాలు, వాక్యాలకూర్పు

అంశానికి తగిన భావ ప్రకటన 3మా

05.03.2019,మంగళ వారం,

రాత్రి 9.30 గం..

ఈ రోజు నాకు చాలా ఆనందంగా ఉంది నేడు జరిగిన రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీల్లో నాకు ప్రథమ బహుమతి గా బంగారు పతకం మరియు లక్ష రూపాయల నగదు లభించింది. మా ఉపాధ్యాయుల ప్రోత్సాహం అడుగడుగునా వారు నాకు అందించిన సహాయ సహకారాల వల్ల ఈ నాడు నేను ఈ స్థితిని సాధించగలిగానని అనుకుంటున్నాను. వేలాది మంది చూస్తూ ఉండగా వేదిక మీద ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహుమతి పొందడం అనేది జీవితంలో అందరికీ లభించే అదృష్టం కాదు . ఈ స్థితికి చేరుకోవడానికి నేను పడ్డ శ్రమ , కృషి ఫలించాయి . అలాగే నాకు అడుగడుగునా తమ ప్రోత్సాహాన్ని అందించి ఈ స్థాయికి చేరుకోవడానికి మా తల్లిదండ్రులు ఎంతో సహాయ పడ్డారు. వారి రుణం తీర్చుకోలేనిది . గ్రామీణ ప్రాంతంలో ఉంటూ చదువుకునే విద్యార్థిని అవడం వల్ల ప్రభుత్వం వారు ఈ పోటీలో గెలుపొందినందుకు ఇచ్చిన లక్ష రూపాయల నగదు సన్నకారు రైతు గా పొలం పనులు చేసుకునే మా తండ్రిగారికి అందజేసి నా వంతుగా సహాయ పడదామని నిర్ణయించుకున్నాను . అట్లే పాఠశాలలో నా కన్నా తక్కువ స్థాయిలో ఉండి చదువుకోవడానికి ఇబ్బంది పడే పేద పిల్లలకు ఈ డబ్బు నుండి కొంత భాగం వారి చదువు కోసం ఖర్చుపెట్టాలని నిర్ణయించుకున్నాను. అదే విషయాన్ని వేదిక మీద చెప్పినప్పుడు ముఖ్యమంత్రి గారు, ఇతర పెద్దలు అందరూ కూడా నన్ను ఎంతగానో అభినందించారు . వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను .

-శ్రీ కృష్ణ.

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/



4. ప్రక్రియా రచన వార్తానివేదక 1X4=04

ఊరుపేరు,తేదీరానినందుకు ½ మా

శీర్షిక రానినందుకు ½ మా

విషయానికి, వ్యక్తీకరణకు 3మా

మొత్తం 4మా

(ఇచ్చిన అన్ని ఆధారాలను ఖచ్చితంగా ఉపయోగించాలి.)

అకాల వర్షాలు - భీభత్సం

మార్చి5, చాదర్ ఘాట్, హైదరాబాదు. హైదరాబాదులో అకాల వర్షాలు భీభత్సం సృష్టించాయి.ఈ రోజు ఉదయం నుండి చిరుజల్లులతో కూడిన వర్షం ఉన్నప్పటికీ ఉదయం 9 – 10 గంటల మధ్య పెద్ద గాలివాన కురిసింది. తీవ్రమైన గాలులకు నగరంలో అనేక చోట్ల పెద్దపెద్ద హోర్డింగులు కూలిపోయాయి. రోడ్డుకి ఇరువైపులా ఉండాల్సిన చెట్లు విరిగ రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. కొన్నిచోట్ల చెట్లు విరిగ వాహనాల మీద పడడంతో అవి దెబ్బతిన్నాయి. విపరీతంగా కురిసిన వర్షంవల్ల డ్రైనేజిలు, మురికి కాలువలు పొంగ ప్రవహిస్తున్నాయి. దీనివల్ల రహదారులు జలమయమై చెరువులను తలపిస్తున్నాయి. అందువల్ల రోడ్లపై గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించి పోయింది. జనజీవనం అస్తవ్యస్తమై రోజు వారి పనులు ఆగిపోయాయి. భీభత్సమైన ఈ వర్షాలు నగర జీవులకు తీవ్రమైన నష్టాలను బాధను మిగల్చాయి.

రాధా లక్ష్మి,

10 వతరగతి,

చాదర్ ఘాట్ ప్రభుత్వ పాఠశాల,

హైదరాబాదు.

## విభాగము –సి (Section – C) 24 Marks

5. ఛందస్సు 3X1=03

1. భ,ర,న,భ,భ,ర,వ (అ) 1మా
2. ఉత్పలమాల (ఈ)1మా
3. 10వ అక్షరం (అ)1మా

మొత్తం 3మా

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/



6. అలంకారాలు 3X1=03

1. యథా సంఖ్యాలంకారం (ఇ) 1మా

2. సామాన్యమును విశేషముతో సమర్థించుట (ఈ)1మా

3. కొండమీద ఆలయ శిఖరాలు చుక్కలను తాకుచున్నవి. (ఇ)1మా

మొత్తం 3మా

7. సమాసములు 3X1= 03

1. బహువ్రీహి సమాసము (ఈ) 1మా

2. రూపక సమాసము (ఇ) 1మా

3. పార్వతియు, పరమేశ్వరుడును (ఇ) 1మా

మొత్తం 3మా

8. సంధులు 6X1=06

1. జవరాలు (ఇ)1మా

2. ఆ,ఈ,ఏ (అ)1మా

3. తెలుగుల మీద సాంస్కృతిక పరుషములకు (ఈ)1మా

4. ద్విరుక్తము యొక్క పరరూపము (ఇ)1మా

5. పడ్వాది సంధి (ఆ)1మా

6. కుఱు,చిఱు,కడు,నడు,నిడు (ఈ)1మా

మొత్తం 6మా

9. పర్యాయ పదాలు 3X1= 03

1. భాస్కరుడు,సూర్యుడు 1మా

2. సముద్రము, సాగరము 1మా

3. చంద్రిక,వెన్నెల 1మా

(హాయి ,ఆనందం రాసినా మార్కులు ఇవ్వవలెను.)

మొత్తం 3 మా

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/



10.జాతీయాలు 2X2=04

(నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు రాయాలి.)

జాతీయాలకు అర్థం రానినందుకు 1మా

జాతీయాన్ని అర్థవంతంగా ప్రయోగించినందుకు 1మా

1. వెన్నుపోటు నమ్మించి మోసం చేయుట,
2. అంబట్ల తెడ్డు పానకంలో పుడక వంటిది, వేగంగా సాగుతున్న క్రమానికి ఒక ఆటంకం
3. ఆరునూరైనా ఎప్పటికీ జరగనిది, అసాధ్యమైనది
4. కాకిగోల పనికి రాని గోల , పెద్ద పెద్ద శబ్దాలు, పిల్లలు చేసే అల్లరి

మొత్తం 4మా

11. సామెతలు 2X1=02

(నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు రాయాలి.)

సామెతలకు అర్థాలను రాయాలి. సందర్భాన్ని వివరించినా పూర్తి మార్కులు ఇవ్వాలి. ఒక్కొక్క దానికి ఒక మార్కు.

1. ఎన్ని విద్యలు నేర్చుకున్నా అవి అన్నీ కూడా వాటి ద్వారా సంపాదించే ధనానికి, లేదా అన్నానికి అనే అర్థంలో వాడతారు.

2. కొనే వస్తువు తక్కువ.. కొసరు అంటే ఉచితంగా ఇచ్చేది ఎక్కువ అన్న అర్థంలో వాడతారు.

3. అసలు లేక పోవడం కన్నా ఏదో కొంచం ఉండడం మేలు అన్న అర్థంలో వాడతారు.

4. పిల్లలకు మంచి అయినా, క్రమశిక్షణ అయినా బాల్యంలోనే నేర్పించాలి. పెద్ద అయిన తర్వాత నేర్చుకోవడం సాధ్యంకాదు.

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/



## విభాగము –డి (Section – D) 32 Marks

12. గద్యభాగ ప్రశ్నలు 2X3=06

(నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు రాయాలి.)

క్రింద ఇవ్వబడినవి జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. మూడు మార్కులవీ మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, **కనీసం మూడు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి.** సుమారు నూరేసి పదాల్లో జవాబులు రాయాలి.

1. కొత్తబాట పాఠం ఆధారంగా పల్లెలో వచ్చిన మార్పులు ....

   1. పూర్వం పల్లెల్లో భూస్వాముల పెత్తందారీ తనం ఉండేది. పేదల శ్రమను, పంటలను దోచుకునే వారు. తక్కువ కులాలవారిని, స్త్రీలను బానిసలుగా చూసేవారు.
   2. కులమత భేదాలు, దోపిడీలు, దౌర్జన్యాలతో పేదప్రజలను హింసిస్తూ ఉండేవారు.
   3. కానీ నేడు ప్రజలు తెలివి తెచ్చుకుని భూస్వానులపై తిరుగుబాటు చేశారు. ప్రజలంతా కలసికట్టుగా ఉండి, కష్టపడి పనిచేసి సంపాదించిన సొమ్ము్మనుతింటూ భానిసత్వంనుండి విముక్తిని పొందారు.
   4. స్త్రీలు ధైర్యంగా బయటకు వస్తున్నారు. పేద ధనిక భేదాలు, కులమత భేదాలు లేక అందరూ సమభావంతో స్వేఛ్ఛగా, సంతోషంగా ఉంటున్నారు.

2. అందరు యూనివర్సిటీ ఆచార్యులుండగా ఒక రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ అధ్యక్షత వహించడమేమిటి....

1. ఒకరోజు సామల గారు పెద్ద కాళోజీ వర్ధంతి సభలో పాల్గొన్నారు. ఎందరో యూనివర్సిటీ ఆచార్యులుండగా ఒక రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ ఆ సభకు అధ్యక్షత వహించారు.

2. బహుశా కాళోజీలకు ఆ ఆఫీసర్ స్నేహితుడేమో అనుకున్నారు.

3. రెవెన్యూ ఆఫీసర్ చక్కని వరంగల్లు ప్రాంతీయ తెలుగులో ఎక్కువ సంస్కృత ఇంగ్లీషు, ఉర్దూ పదాల జోలికి వెళ్ళకుండా మాట్లాడారు.

4. దాంతో ఆ ఆఫీసర్ ను ఎందుకు అధ్యక్షణ్ణి చేశారో అర్థమైంది. యూనివర్సిటీ ఆచార్యులు,రెవెన్యూ ఆఫీసర్ కన్నా బాగా మాట్లాడతారని రచయిత ఉద్దేశ్యం..

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/



3.గోలకొండ పట్టణం అందచందాలు, వైభవం, విశిష్టతలు....

1. గోలకొండ దుర్గం మూడు కోటలు, ఏడుమైళ్ళ కైవారం 87 బురుజులుతో ఉంటుంది. దీని నిర్మాణకర్త ఆజంఖాన్ అనే ఇంజనీర్.
2. పట్టణంలో జనసమ్మర్దం ఎక్కువ. రాజభవనాలు పడమటిలో ఉండేవి. కుతుబ్షాలు దీన్ని అందంగా నిర్మించారు.
3. పట్టణంలో నగీనాబాగ్, షాహి మహలు, దిల్ కుషా అనే రాజభవనాలుఉండేవి. మిద్దె తోటలు, అందమైన ఉద్యాన వనాలు ఉండేవి.
4. గోలకొండ లో 40 వేల ఇళ్ళు, 2 లక్షల ప్రజలు ఉండేవారు.కటోరా హవుసు నుండి ప్రజలకు మంచినాటి సరఫరా జరిగేది.
5. బజారులో అన్ని వస్తువులు దొరికేవి.సరకులు బంజారా దర్వాజా గుండా వచ్చేవి. ఉమ్రావులు డాబుగా ఊరేగేవారు. ప్రజలు వినోదాలతో భోగలాలసుల్లై ఉండేవారు.

4. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జాతి చరిత్రలో ఒక అద్భుత ఘట్టం...

1. తెలంగాణ పోరాటం గమ్యాన్ని చేరిన క్షణం. అద్భుతమైన క్షణం.
2. మూడుతరాల పిల్లల కన్నుల నుండి ఆనంద బాష్పాలు కారడం..
3. పోరాట జ్ఞాపకాలు, ఆనందోత్సాహాలు కలిపి మనస్సును ఆర్ద్రంగా మార్చడం..
4. అందుకే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జాతి చరిత్రలో ఒక అద్భుత ఘట్టం

( జవాబులలో ఇవికాక అదనపు సమాచారం రాసినా, సరిచూచి మార్కులు ఇవ్వాలి)

13. గద్యభాగము సంక్షిప్త ప్రశ్నలు **3X2= 06**

(నాలుగు ఇవ్వబడ్డాయి . మూడు రాయాలి.)

క్రింద ఇవ్వబడినవి జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. రెండు మార్కులవీ మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, **కనీసం రెండు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి.** సుమారు అరవై పదాల్లో జవాబులు రాయాలి.

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/



**1.అక్కడక్కడ నక్కలు అదను గాస్తున్న జాడలు కనపడుతున్నవి.....**

1. నక్కలు జిత్తుల మారివి. ఆహారం ఎక్కడ తేరగా దొరుకుతుందా అని చూస్తాయి .
2. సింహం పెద్దపులి వంటి జంతువులు వేటాడి తినగా మిగలిన మాంసం కోసం పొదల్లోనుండి ఎదురు చూస్తాయి .
3. జంతువులు ఒకదానినొకటి చంపుకుంటే ఈ నక్కలు ఆరెండింటి మాంసాన్ని తినడానికి ఎదురు చూస్తాయని అర్ధమైంది..

2.మనుమరాలి మాటలు విని తాతయ్య అబ్బుర పడడం....

1. సాముల సదాశివ గారి మనుమరాళ్ళకు తెలుగురాదు. హిందీ లో నుండి కొన్ని మాటలు అనువదించుకుని తెలుగులో మాట్లాడతారు..
2. లావణ్య తాతా ఇగ పటు నీ పాను, జర్దా డబ్బీ అని ప్రాంతీయ భాషలో మాట్లాడింది. వరంగల్లు ప్రాంతీయ భాష మనుమరాలికి పట్టుబడినందుకు తాతయ్య అబ్బుర పడ్డాడు.

3. సంపాదకీయాలకు సామాన్య వార్తాంశాలకు మధ్య తేడాలు..

1.సంపాదకీయాలు సృజనాత్మకంగా ఉండాలి. రచనసరళంగా సూటిగా నిష్కర్షగా సాధికారికంగా సులభ గ్రాహ్యంగా ఉండాలి. ఆసక్తిని కల్గించే ఎత్తుగడ వివరణ ముగింపు అవసరం.

2. వార్తారచనలో కల్పనలు, అతిశయో క్తులు ఉండరాదు. భాష చాలాసరళంగా ఉండాలి. చిన్నచిన్నవాక్యాల్లో చిన్నపదాల్లో భావాన్ని సూచించాలి.

4.గోలకొండ పాదుషాలు సాహిత్య పోషకులు అనడానికి ఉదాహరణలు....

1. గోలకొండ పాదుషాలలో ఇబ్రహీం కుతుబ్ షా విజయనగర ఆస్థానంలో పెరగడం వల్ల, తెలుగుభాష పై అభిమానంతో కవిపండితులను పోషించాడు. గంగాధరకవిచే తపతీ సంవరణోపాఖ్యానాన్ని అంకితం తీసుకున్నాడు.

2. ఇతని సేనాని అమీర్ ఖాన్ పొన్నగంటి తెలగనార్యుని అచ్చ తెలుగు కావ్యం యయాతి చరిత్రను అంకితం తీసుకున్నాడు.

3. అబ్దుల్లా పాదుషా విజ్ఞాన శాస్త్రాలను, లలిత కళలను, వాఙ్మయాన్ని వృద్ధి చేయడానికి ప్రయత్నం చేసాడు.

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

( జవాబులలో ఇవికాక అదనపు సమాచారం రాసినా, సరిచూచి మార్కులు ఇవ్వాలి)



14.ప్రతిపదార్ధములు 1X6=06

(రెండు ఇవ్వబడ్డాయి. ఒకటి రాయాలి.)

1. ఆ కంఠంబుగ నిప్డు ..........................తాపసుల్

1. ఇప్డు =ఇప్పుడు
2.ఆకంఠంబుగన్= కంఠము దాకా (గొంతు దాకా)
3.మాధుకర భిక్షాన్నంబు =మాధుకర రూపమాన భిక్షాన్నము
4.భక్షింపగాన్=తినడానికి5.లేక + ఉన్నన్ =లేక పోయే సరికి
6.కడున్=మిక్కిలి
7.అంగలు + ఆర్చెదవు =అంగలు వేస్తున్నావు ( గంతులు వేస్తున్నావు)
8.మేలు+ఏలే=మంచిదేనా
9.లొస్స=బాగున్నదా
10.శాంతుండవు+ఏ =శాంత గుణం కలవాడివేనా
11.కటకటా=అక్కట కటా
12.నీవార ముష్టింపచుల్ =ఏపూటకు ఆపూట పిడికెడు వడ్లు దంచుకొని తినేవారు,
13.శాక+ఆహారులు=కాయగూరలు మాత్రమే తినేవారు
14.కందభోజులు=దుంపలు మాత్రమే తినేవారు
15.శిల+ఉంఛ ప్రక్రముల్ =రచ్చరోళ్ళవద్ద వడ్లు దంచేటప్పుడు, జారి పడిన బియ్యపు గింజలను ఏరుకుని వాటితో జీవనం సాగించేవారు.
16.తాపసుల్=తపస్సు చేసుకునేవారు (మునులు)
17 .నీ కంటెన్ =నీ కన్నా
18 .మతిహీనులు+ఏ = తెలివి తక్కువవారా.

2.కులమున్ రాజ్యము....................వదాన్యోత్తమా.

1.వదాన్య + ఉత్తమా =దాతలలో గొప్పవాడైన ఓ బలి చక్రవర్తీ
2.కులమున్= నీ కులమును(వంశమును)
3.రాజ్యమున్=నీ రాజ్యమును
4.తేజమున్= నీ పరాక్రమాన్ని
5.నిలుపుము=నిలుపుకో..
6.ఈ కుబ్జుండు= ఈ పొట్టివాడు
7.విశ్వంభరుండు=విశ్వభారమును మోయుచున్న శ్రీ మహా విష్ణువు
8.అలతిన్= కొంచము మాత్రమే తీసుకుని( తేలికగా)
9.పోడు= వెళ్ళిపోడు
10.త్రివిక్రమ స్ఫురణ వాడై =మూడు అడుగులతో మూడు లోకాలను ఆక్రమించే త్రివిక్రమ రూపాన్ని ధరించిన వాడై
11.బ్రహ్మాండమున్ = ఈ బ్రహ్మాండమంతా12.నిండున్ =నిండి పోతాడు.
13.మాన్పన్=ఇతణ్ణి ఆపడానికి
14.ఒకండు= ఒక్కడైనను
15.కలండు+ఏ=శక్తి గల వాడు ఉన్నాడా(లేడు)
16.నా పలుకులు= నామాటలు
17.కర్ణంబులన్ =చెవులతో శ్రద్ధగా
18. ఆకర్ణింపు=వినుము
19.ఈ దానము గీనమున్= ఈ చెడు దానాన్ని
20.వలదు=చేయవద్దు
21. ఆవర్ణిన్ = ఆ బ్రహ్మచారిని
22. పనుపుము = పంపించి వేయి.

**( తాత్పర్యములు రాయనక్కర లేదు. అన్వయ క్రమము పాటించాలి. సంధి విసంధులు చూడాలి వీటికి 1 మా కేటాయించబడినది. దాదాపుగా పద్యానికి 18 నుండి 20 పదాలు ఉంటాయి .సుమారు పదానికి ¼ మార్కు చొప్పున 5మార్కులు ప్రతిపదార్థానికి, అన్వయ క్రమము, సంధి విసంధులకు 1మా కేటాయించాలి.)**

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/



15. పద్యభాగప్రశ్నలు 2X3=06

(నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు రాయాలి.)

(క్రింద ఇవ్వబడిన ప్రశ్నలలో రెండింటికి జవాబులు రాయాలి.జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు క్రింద ఇవ్వబడ్డాయి. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. మూడు మార్కులవి మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, **కనీసం మూడు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి.** సుమారు నూరేసి పదాల్లో జవాబులు రాయాలి.)

1. జీవన భాష్యం పాఠంద్వారా సినారె వెలువరించిన విషయాలు.....

1. లక్ష్యాన్ని సాధించాలని బయలు దేరితే ఎన్నో కష్టాలు అడ్డంకులు ఎదురవుతాయి. భయపడకుండా ముందుకి వెడితే విజయం లభిస్తుంది.

2.ప్రయత్నం చేయకుండా నిరాశ పడవద్దు. నలుగురు మనుష్యులు కలిసి జీవిస్తేనే అది ఊరు అవుతుంది.

3. ఎంత ఎత్తుకు ఎదగినా విధి పెట్టే పరీక్షలకు అందరూ తల వంచాలి.

4. పేరు ప్రఖ్యాతులు, బిరుదులు, సత్కారాలకు విలువ లేదు. నిస్వార్థ త్యాగం చేసిన వారి పేరు మాత్రమే చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుంది.

2. వీర తెలంగాణ అనే దాశరధి గారి వర్ణన ....

1. తెలంగాణ ప్రజలు నైజాం నవాబు పాలనలో రజాకార్ల చేతుల్లో ఎన్నో కష్టాలు పడ్డారు. దాంతో పెద్దచిన్న తేడా లేకుండా ప్రతి పౌరుడూ తెలంగాణ విముక్తి పోరాటంలో పాల్గొన్నాడు.

2. వారు చెరశాలలో బంధింపబడి, ప్రాణాలు కోల్పోయి బాధలు పడ్డారు.

3. తెలంగాణ విముక్తి పోరాటంలో గడ్డి పోచ వంటి అల్పులు సైతం ప్రాణాలకు తెగించి నిజామును ఎదిరించారు..

4. రైతాంగ పోరాటంలో ప్రతి చిన్న రైతు నిజాం నవాబును ఎదిరించి పోరాడారు. అందుకే తెలంగాణ వీరతెలంగాణ అన్నారు దాశరధి.

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/



3.శతక పద్యాల లోని నీతులు నిత్య జీవితంలో ఎలా ఉపయోగ పడతాయి .....

1. రాక్షస లక్షణాలను విడిచి పెట్టి మంచిగా నడుచుకోవచ్చు. రాక్షస లక్షణాలు కలవారికి దూరంగా ఉండవచ్చు. మిత్రుడి లక్షణాలను పద్యాల ద్వారా తెలుసుకుని మంచి మిత్రులను సంపాదించుకుని, జీవితంలో సుఖపడవచ్చు.

2. దేశభక్తిని పెంచుకుని, త్యాగ బుద్ధితో ప్రజల దైన్యస్థితిని తొలగించ వచ్చు.దేవ మాన్యాలు దొంగలించ కుండా, మంచివారిని మోసం చేయకుండా ఉండవచ్చు.

3. దేవునిపూజకు,సత్యం, దయ , ఏకాగ్రత ముఖ్యమని గ్రహించవచ్చు. రాజాశ్రయాన్ని, నాయకుల వెంట తిరగటాన్ని మాని,స్వేఛ్ఛగా బతుక వచ్చు.

4. పండితులకు డబ్బు కంటే సత్యభాషణను, మంచితనము,గురుభక్తి ముఖ్యము. అట్లే శ్రీరామునికి సాటిగల దైవం లేడు.

5. ఏవైనా మూడు నీతులు రాసినా మూడు మార్కులు ఇవ్వవచ్చు.

4. అలిశెట్టి ప్రభాకర్ గారి నగరం (గీతం)లోని విశేషాలు.....

1. నగరంలో అరణ్యపు హోరు, నయాగరా దుమికినట్లు, ఢంకా మోగినట్లు నాలుగు రోడ్ల కూడలిలో వినిపిస్తుంది.

2. పల్లెలు వదలి వచ్చిన ప్రజలు ఇనప్పెట్టెలలాంటి నగరాల్లో ఊపిరి సలుపని బ్రతుకులు బతుకుతున్నారు.

3. పువ్వుల్లాంటి పిల్లలు నగరాల్లో బస్సుల మీద, పేవ్ మెంట్ల మీద, రిక్షాల్లోను కాన్వెంటులకు వెడుతున్నారు. ఇక్కడ దరిద్రము, సంపద సమాంతర రేఖలుగా ఉంటాయి .

4. నగరంలో ఎవరికీ తీరిక దొరకదు,కోరికలు తీరవు. నగరాల్లో రోడ్లకు మరణం నాలుగు వైపులు. నగరం ఒక రసాయన శాల . ఒక పద్మ వ్యూహం.

15. ఉపవాచక ప్రశ్నలు **2X4 =08**

క్షుణ్ణ అధ్యయనం ద్వారా విద్యార్థులు రామాయణం నుండి నేర్చుకున్న విషయాలను కూలంకషంగా రాయాలి. అడగబడిన ప్రశ్న అనువర్తిత అంశమా, జ్ఞానాత్మకమైన అంశమా, అవగాహనకు చెందినదా, నైపుణ్యములు ఏమి నేర్చుకోగలము అన్న అంశమా, నిజ జీవితంలో ఈ అంశాలను ఎంత వరకు వినియోగించ గలమో గ్రహించి ఆయా అంశాలను ప్రశ్నలకు అనుగుణంగా సమర్థవంతంగా జవాబులు రాయాలి.

ఇవి అనువర్తిత అంశాలకు చెందినది కావున తదనుగుణమైన జవాబులు ఆశించడమైనది.

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/



1. త్రిజటా స్వప్న వృత్తాంతం...

1. త్రిజట విభీషణుని కూతురు. సీతకు వ్యతిరేకంగా ఉన్న రాక్షస స్త్రీలను అదలించింది. తలకు వచ్చిన కలను చెప్పింది.

2. వేయి హంసలతో కూడిన పల్లకి మీద రామలక్ష్మణులు కూర్చొన్నారు. సీత సముద్రం మధ్యన ఒక తెల్లని పర్వతం పై కూర్చున్నది.

3. నూనె పూసిన శరీరంతో రావణుడు నేలపై పడి ఉండడాన్ని, ఒక స్త్రీ శరీరమంతా బురద పూసుకుని రావణుడిని దక్షిణ దిశగా లాక్కు పోవడాన్ని కలలో చూసింది.

4. వరాహం మీద రావణుడు, మొసలి మీద ఇంద్రజిత్తూ, ఒంటె మీద కుభకర్ణుడు దక్షిణ దిశగా పోవడం చూశాను. దీనివల్ల సీత కోరిక సిద్ధిస్తుందని, రావణ వినాశం తప్పదనీ, శ్రీరామునికి జయం కలుగుతుందనీ త్రిజట సీతకు ధైర్యం చెప్పింది.

2.శ్రీరాముని వనవాస గమనం...

1. ప్రజల కోరిక మేరకు దశరథుడు రామునికి పట్టాభిషేకం చేయ సిద్ధ పడ్డాడు.ఈ వార్త మంథర ద్వారా కైకకు తెలిసింది.

2. మంథర కైకకు దుర్బోధ చేసి, మనస్సు మార్చి,పూర్వం దశరథుడు ఇచ్చిన రెండు వరాలు కోరుకోమంది.

3. అవి 1.భరతుని పట్టాభిషేకం 2.రాముని వనవాసం. దశరథుడు బతిమిలాడినా కైక మనసు కరుగలేదు.

4.కైక ద్వారా తండ్రి మాటను విన్న రాముడు అరణ్యానికి బయలు దేరాడు. తల్లి, తమ్ముడు రాముని అడవికి వెళ్ళవద్దన్నారు.

5.కానీ తండ్రి మాటకు కట్టుబడి రాముడు అడవికి వెళ్ళాడు. అతనితో సీత, లక్ష్మణుడు కూడా బయలు దేరారు.

6.అయోధ్య అంతా ఏడుస్తూండగా సీతారామలక్ష్మణులు సుమంత్రుని రథంపై అడవికి వెళ్ళారు.

3. రావణునిచే సీతాపహరణం వృత్తాంతం.....

1. సీతారాములు పంచవటిలో సుఖంగా జీవిస్తున్నారు. రావణుని చెల్లెలు శూర్పణఖ రామునిచే తిరస్కరింపబడి, అన్నను చేరి సీత నీకు తగిన భార్య అని చెప్పింది.

2. ఖరదూషణులను చంపాడని విని, చెల్లె మాటలు విని రావణుడు సీతను అపహరించాలని నిర్ణయించాడు. మిత్రుడు మారీచుడిని సహాయం అడిగాడు.

3.మారీచుడు రాముని శక్తి సామర్ధ్యాలు వివరించి, ఆ పనిని మానుకోమని చెప్పాడు. రావణుడు వినలేదు.

4. మారీచుడు మాయా లేడిగా మారి, సీతను ఆకర్షించాడు. సీత దానిని కోరగా రాముడు తెచ్చివ్వడానికి సిద్ధపడ్డాడు. తగిన సమయంచూసి రావణుడు సీతను ఆస్రమం నుండి పహరించాడు.

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From :http://cbseportal.com/



4. హనుమంతుడు సీతను ఎట్లు సందర్శించాడు....

1. హనుమంతుడు సర్వదేవతలకు నమస్కరించి,మహేంద్రగిరిపైనుండి లంకకు చేరాడు. లంకిణిని కూల్చి, రావణాంతఃపురంతో సహా లంక మొత్తం సీతను గురించి వెతికాడు.

2. చివరకి అశోక వనంలో మలిన వస్త్రాలతో, కృశించిన శరీరంతో, కాంతివంతమైన ముఖంతో గల స్త్రీని చూచి ఆమె సీత అని గుర్తించాడు.

3. ఆమె భయం పోగొట్టడానికి రామాయణం గానం చేశాడు. నీవు సీతవైతే శుభం జరుగుతుందని, మాటగలిపి రామ ముద్రికను చూపాడు.

4. త్వరలోనే రాముడు లంకకు వస్తాడనీ, రావణుడుని చంపి సీతను విడిపిస్తాడనీ ధైర్యం చెప్పాడు. తన వీపుమీద కూర్చుంటే రాముని వద్దకు క్షణంలో చేరుస్తానని పలికాడు. అది ధర్మంకాదనీ, రాముడు రావణుని చంపి తనను తీసికెళ్ళడమే ధర్మమని సీత చెప్పింది. హనుమ, రాముడు గుర్తించే ఆనవాలు తీసుకుని, సీతను ఓదార్చి తిరిగి వచ్చాడు.

()()()()()()()()()()()()()()()()

( సాధారణ సూచలు, నియమాలు.)

1. అక్షర దోషాలకు, వాక్య దోషాలకు, భావ దోషాలకు మార్కులు తీయబడతాయి. ఇవి ప్రధానంగా ప్రశ్న జవాబులు, ప్రక్రియలలో ఎక్కువ.
2. ప్రతిపదార్థములు అన్నీ సరైన జవాబులైతేనే పూర్తి మార్కులు ఇవ్వాలి.
3. ఏకవాక్య జవాబులు, లక్ష్యాత్మక జవాబులు , బహుళైచ్ఛిక జవాబుల విషయంలో ఈ దోషాలు పరిగణించ వలసిన పని లేదు.
4. ప్రశ్న పత్రము నందు ఉన్న అనేక ముద్రణా దోషాలు ప్రశ్న యొక్క అసలు అర్థాన్ని తప్పించుట లేదు కనుక సరియైన జవాబులకే మార్కులు ఇవ్వాలి.

Downloaded From :http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE